ANDHRA JYOTI, Vijayawada. Regd. No. H 542

Telephone: 4343

ఉదయం 122283



ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

అతిదీర్ఘనాసిక

లండన్, ఫిబ్రవరి 24 — ఇక్కడ డార్బీ అనే ఒక గాయకునికి చాలా పొడవైన ముక్కు వుంది. బ్రిటన్ మొత్తంలో తనదే పెద్ద ముక్కు అని డార్బీ అంటాడు. అతడి ముక్కు పొడవు నాలుగు అంగుళాలు; ఒక ప్రక్కనుంచి మరొక ప్రక్కకు దాని వెడల్పు మూడున్నర అంగుళాలు. తన ముక్కును అతడు వెయ్యిపౌన్లకు భీమాచేశాడు

సంపుటి 7 :: సంచిక 234 | విజయవాడ, ఫిబ్రవరి 25, 1967 శనివారం | 6 పేజీలు :: 12 పైసలు

లోకసభకు శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక, ఆచార్యరంగా పరాజయం

అశోకమెహతా, జగ్‌జీవన్‌రామ్, మురార్జీదేశాయ్, చావన్, కబీర్‌ల గెలుపు

కేంద్ర ఆర్థికమంత్రి శచీన్‌చౌధురి, షానవాజ్‌ఖాన్, హెచ్. సి. హెడాల ఓటమి

ఆంధ్రప్రదేశ్‌లో తెన్నేటి విశ్వనాథం, మాగంటి అంకినీడు, అంకినీడుప్రసాద్, మద్ది సుదర్శనం, ముత్యాలరావు ప్రభృతుల విజయం

ఆచార్య రంగా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — లోకసభకు హిందూపురం నియోజకవర్గంనుంచి కేంద్ర మంత్రి శ్రీ సంజీవరెడ్డి గెలుపొందారు. చిత్తూరులో స్వతంత్రపార్టీ నాయకుడు ఆచార్యరంగా పరాజయం పొందారు.

కేంద్ర మంత్రులు శ్రీ అశోకమెహతా, శ్రీ జగ్‌జీవన్‌రామ్‌లు, మాజీమంత్రులు శ్రీ మురార్జీదేశాయ్ శ్రీ హుమయూన్ కబీర్‌లు కూడా ఎన్నికకాగా అర్థికమంత్రి శ్రీ శచీన్ చౌధురి, కార్మికశాఖ ఉపమంత్రి శ్రీ షానవాజ్‌ఖాన్‌లు ఓడిపోయారు.

శ్రీ సంజీవరెడ్డి ఎన్నిక

హైదరాబాద్, ఫిబ్రవరి — 23 కేంద్ర రవాణా మంత్రి నీలం సంజీవరెడ్డి హిందూపురం నియోజకవర్గం నుంచి పెద్ద మెజారిటీతో లోకసభకు ఎన్నికయ్యారు. ఆయనకు తన ప్రత్యర్థి శ్రీ జి. శ్రీనివాసరెడ్డిపై 42231 ఓట్ల మెజారిటీ వచ్చింది.

హిందూపురం నియోజక వర్గం నుంచి శ్రీ నీలం సంజీవరెడ్డి లోకసభకు ఎన్నికయ్యారు ఆయనకు ప్రత్యర్థులుగా నలుగురు పోటీ చేశారు.

అభ్యర్థులకు వచ్చిన ఓట్ల వివరాలు:-
శ్రీ నీలం సంజీవరెడ్డి : 144432.
జి. శ్రీనివాసరెడ్డి-102220
శ్రీ శేషగిరి-16494
ఎడుకలప్ప (ఇండి) -43269
14036 ఓట్లు చెల్లలేదు.

శ్రీ మద్ది సుదర్శనం విజయం

విజయవాడ, ఫిబ్రవరి 23 — లోకసభకు గుంటూరు జిల్లా నరసరావుపేట నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ మద్ది సుదర్శనం 60 వేల మెజారిటీతో గెలిచినట్టు అనధికార రీత్యా తెలియవచ్చింది.

రంగా పరాజయం

చిత్తూరు పార్లమెంటరీ నియోజకవర్గంలో



శ్రీ నీలం సంజీ రెడ్డి

స్వతంత్ర పార్టీ అధ్యక్షులు ఆచార్య రంగా పరాజయం పొందారు.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎన్ పి. చెంగల్రాయనాయుడు ఎన్నికయ్యారు.

శ్రీ చెంగల్రాయనాయుడుకు 1,36,594 ఓట్లు రాగా, శ్రీ రంగాకు 1,58,931 వచ్చినవి.

శ్రీ తెన్నేటి గెలుపు

విశాఖపట్నంనుంచి లోకసభకు ప్రజాపార్టీ నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం గెలుపొందారు.

వివరాలు: పోల్ అయినవి. 3,21,335. చెల్లనివి : 15,332

శ్రీ తెన్నేటి విశ్వనాథం [ఇం]1,36,766
శ్రీ పెమ్మరాజు వెంకట్రావు[కాం]1,02,693.
శ్రీ గొర్రెపాటి బుచ్చిఅప్పారావు (స్వ) 4,152. శ్రీ విష్ణుల సోమయాజులు. (ఇం) 18,963. శ్రీ బి. వి. సుబ్బయ్య నాయుడు (ఇం) 18,761.

కేంద్ర అర్థికమంత్రి ఓటమి

కలకత్తా, ఫిబ్రవరి 24— అరంబాగ్ పార్లమెంటరీ నియోజకవర్గంలో కేంద్ర అర్థిక మంత్రి శ్రీ శచీన్ చౌధురి ఓడిపోయారు.

పార్శ్వర్డ్ బ్లాక్ అభ్యర్థి శ్రీ అమియ

(మిగతా 5 వ పేజీలో)

బ్రిటిష్ ప్రభుత్వంపై ప్రతిపక్ష అభిశంసన ప్రయత్నం వైఫల్యం

లండన్, ఫిబ్రవరి 24 — బ్రిటన్‌లోని విదేశీ విద్యార్థులకు ఇస్తున్న సబ్సిడీలను తగ్గించాలన్న బ్రిటిష్ ప్రభుత్వ నిర్ణయాన్ని అభిశంసించడానికి ప్రతిపక్షాలు చేసిన ప్రయత్నం విఫలమైపోయింది.

నిజాం నవాబు నిర్యాణం

ఆసఫ్‌జాహి వంశం చివరి పరిపాలకుడు మీర్ ఉస్మాన్ అలీఖాన్ కన్నుమూత

హైదరాబాద్, ఫిబ్రవరి 24— గత కొద్దిరోజులనుంచి అస్వస్థులుగావున్న నిజాం నవాబు మీర్ ఉస్మాన్ అలీఖాన్ నేడు నిర్యాణం చెందారు.

నవాబు వారసుడు ప్రిన్స్ ముకర్రంజా అంతరంగిక కార్యదర్శి నేటి మధ్యాహ్నం ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని నిజాం మరణించినట్టు తెలియజేశారు.

నిజాంనవాబు మరణించినట్టు ప్రకటించిన కొద్ది నిమిషాలలోనే ప్రభుత్వ భవనాలన్నిటిపైన జాతీకాలు అవనతం చేయబడినవి

నిజాం భౌతికకాయాన్ని అంబులెన్స్ కారులో జుమ్మామసీదుకు తీసుకువెడతారు. అక్కడ ముస్లిం ఆచారాల ప్రకారం జరిగే క్రియలన్నీ పూర్తి అయిన తర్వాత నిజాం భౌతికకాయాన్ని సైనిక శకటంపై కింగ్ కోఠికి ఎదురుగా వున్న జూడి మసీదుకు తీసుకొని వస్తారు.

తన తల్లి సమాధి సమీపంలోనే తనను సమాధి చేయవలసిందిగా నిజాం నవాబు మరణించక ముందు కోరివున్నారు.

నిజాం నవాబు అంత్యక్రియలు పూర్తి సైనిక లాంఛనాలతో జరుగుతాయి.

ముఖ్యమంత్రి సంతాపం

ముఖ్యమంత్రి శ్రీ కాసు బ్రహ్మానందరెడ్డి ఒక సంతాప ప్రకటన చేస్తూ, నిజాం నిర్యాణ వార్త విని తాను చాలా దుఃఖించానని. పూర్వపు హైదరాబాద్ రాష్ట్రానికి అయన బహుముఖ సేవచేసి వున్నారని అంటూ. నిజాం నవాబు కుటుంబీకులకు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. నవాబు ఆత్మ శాంతించుగాక అని ఆకాంక్షించారు.

నేడు సంతాపదినంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

హైదరాబాద్ మాజీ సంస్థానాధీశ్వరుడు ఆసఫ్ జాహి వంశం పరిపాలకులలో చివరి నవాబు అయిన మీర్ ఒస్మాన్ అలీఖాన్ అంత్యక్రియలను సర్వ సైనికలాంఛనాలతో జరపడానికి ఏర్పాట్లు జరుగుతున్నాయి.

ఫలితాల పరిశీలన

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— కాంగ్రెసు సెంట్రల్ పార్లమెంటరీ బోర్డు సోమవారం ఉదయం 10.30 గంటలకు ఇక్కడ సమావేశమై దేశంలో జరిగిన జనరల్ ఎన్నికల ఫలితాలను సమీక్షిస్తుంది.

కాంగ్రెసు వర్కింగ్ కమిటీ కూడా అదే రోజు సాయంత్రం సమావేశమౌతుంది.

లోకసభకు శ్రీ గౌతు లచ్చన్న ఎన్నిక

60 వేల ఓట్ల మెజారిటీతో కాంగ్రెస్ అభ్యర్థిపై గెల్పు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, ఫిబ్రవరి 23- శ్రీకాకుళం లోకసభ నియోజకవర్గం నుంచి స్వతంత్ర పార్టీ నాయకుడు శ్రీ జి లచ్చన్న 60 వేల ఓట్ల మెజారిటితో తమ సమీప ప్రత్యర్థి శ్రీ రాజగోపాలరావును [కాం] ను ఓడించి గెలిచారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం వలె శ్రీ గౌతు లచ్చన్నకూడా అసెంబ్లీ లోకసభ నియోజకవర్గాలనుంచి ద్వివిజయాన్ని సాధించారు.

శ్రీకాకుళం లోకసభ నియోజకవర్గం ఓట్లు 4,90,667 పోలయినవి 4.49154 చెల్లనివి 12.506.

శ్రీ గౌతు లచ్చన్న (స్వ) 1,39,779
శ్రీ బొడ్డుపల్లి రాజగోపాలరావు (కాంగ్రెసు) 1,29,513 శ్రీ కప్పగంతుల సుబ్బారావు(ఇం) 17,464.

ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసుపార్టీ కొత్తనాయకుని ఎన్నిక

మార్చి రెండవతేదీన సభ్యుల సమావేశం

హైదరాబాద్, ఫిబ్రవరి 24— ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు లెజిస్లేచర్ పార్టీ కొత్త సభ్యుల సమావేశం మార్చి రెండవ తేదీన ఏర్పాటు చేశారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకుని ఎన్నిక జరుగుతుంది.

ముఖ్యమంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డి పార్టీ సభ్యులకు నోటీసులు పంపుతున్నారు.

మొత్తం 287 మంది సభ్యులుగల అసెంబ్లీలో కాంగ్రెసుకు ఇప్పటికే పూర్తి మెజారిటీ లభించింది (యు. ఎన్. ఐ.)

లోకసభలో పార్టీల బలాబలాలు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24— ప్రకటించిన 279 స్థానాలలోను వివిధ పార్టీలు ఈ క్రింది విధంగా లోకసభ స్థానాలను కైవసం చేసుకొన్నాయి.

కాంగ్రెసు: 147, జనసంఘం: 23. స్వతంత్రపార్టీ:29, ఎస్. ఎస్. పి. 8, మితవాద కమ్యూనిస్టుపార్టీ: 9, అతివాద కమ్యూనిస్టు పార్టీ: 12, పి. ఎస్. పి. 5. ఇతర పార్టీలు:13, ఇండిపెండెంట్స్: 16.

క్రీస్తుకు పూర్వం 37-69 సంవత్సరాల మధ్య కాలంలో నిర్మించబడినదని విశ్వసించబడుతున్న బుద్ధుని విగ్రహం ఒకటి దక్షిణ కొరియాలో బయల్పడినది. ఈ విగ్రహాన్ని అలనాటి శిల్పులు బంగారం, కంచు లోహాలతో తయారు చేశారట.

శ్రీ రఘురామయ్య అఖండ విజయం

హైదరాబాద్, ఫిబ్రవరి 24— కేంద్ర మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య గుంటూరు లోకసభ నియోజకవర్గంనుంచి లోకసభకు లక్ష 17 వేల ఓట్ల మెజారిటీతో ఎన్నికైనారు.

లోకసభ ఎన్నికలలో శ్రీయుతులు మొలికంటి తిరుమలరావు, బి ఎస్. మూర్తి, డి ఎస్, రాజగార్లు గెలుపొందారు.

కృతజ్ఞత

ఏలూరు పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెసు అభ్యర్థిగా నన్ను ఎన్నికచేసిన నియోజకవర్గ వోటరు మహాశయులందరకు, నావిజయానికి తోడ్పడిన కార్యకర్తలకు, అభిమానులకు నేను హృదయపూర్వకంగా కృతజ్ఞత తెలియజేసుకొంటున్నాను.

మీ ఆదరాభిమానాలతో అందరికి సేవ చేసే భాగ్యం లభించినందుకు ఆనందపడుచున్నాను

కొమ్మారెడ్డి సూర్యనారాయణ
24-2-1967. ఏలూరు



గుంటూరు 2 వ నియోజకవర్గ ఓటరు మహాశయులకు

కృతజ్ఞత

పై నియోజకవర్గంనుంచి రాష్ట్రశాసనసభకు జరిగిన ఎన్నికలలో నాకు ఘనవిజయం చేకూర్చి దేశసేవ చేసే అవకాశం కల్పించిన కాంగ్రెసు వోటరు మహాశయులకు, కాంగ్రెసు కార్యకర్తలకు, తదితర పెద్దలకు నా హృదయపూర్వక అభివందనములు స్వయంగా నా కృతజ్ఞత తెలుపలేనందులకు మన్నింతురుగాక.

ఇట్లు
మీ వాడు
చేబ్రోలు హనుమయ్య

గుంటూరు-1 ఓటరు మహాశయులకు

కృతజ్ఞత

గుంటూరు-1 నియోజకవర్గం నుండి రాష్ట్రశాసనసభకు జరిగిన ఎన్నికలలో నాకు విజయం చేకూర్చి మీ అందరకు సేవచేసే సదవకాశం కల్పించిన ఓటర్లకు, అవిరళ కృషి సల్పిన కార్యకర్తలకు, అన్ని విధాల తోడ్పడిన పెద్దలకు నా హృదయపూర్వక ధన్యవాదములు.

మీ
గుంటూరు. 23-2-67. } శనక్కాయల అంకమ్మ

1967 ఫిబ్రవరి 25 శనివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ పాడ్యమి
పాడ్యమి : రా॥ 10-14 పుష్య : రా॥ 12-59
వర్జ్యం : ప॥ 10-03 నుంచి 11-33 వరకు

• • •

1967 ఫిబ్రవరి 26 ఆదివారం
శ్రీ పరాభవనామ సంవత్సర
మాఘ బహుళ విదియ
విదియ : రా॥ 7-45 ఉత్తర : రా॥ 11-11
వర్జ్యం : ఉ॥ 7-33 నుంచి 9-07 వరకు

ఆంధ్రజ్యోతి

"తమసోమా జ్యోతిర్గమయ"

శోచనీయం

ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల సందర్భంలో జరిగిన కొట్లాటలు చాలా శోచనీయమైనవి. ఎన్నికలకు ముందే కొన్ని జరిగాయి. పోలింగ్ రోజులలో కొన్ని, ఫలితాలు వెలువడుతుండగా కొన్ని జరిగాయి. వీటి సంఖ్య ఎక్కువగా లేకపోవచ్చుగాని, వాటి తీవ్రత నుబట్టి అవి ఎంతైనా విచారకరమైనవి.

ముఖ్యంగా మొన్న రాత్రి నిజామాబాద్ పట్టణంలో జరిగిన సంఘటన చాలా తీవ్రమైనది. నిజామాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో ఒక ఇండిపెండెంట్ గెలిచినట్టు ప్రకటన జరిగిన తర్వాత ఈ దుర్ఘటన సంభవించింది. ఉన్నట్టుండి గృహదహనాలు, దుకాణాల దోపిడీ, కొట్లాటలు జరిగాయి ఇవి చాలా పెద్దఎత్తులో జరిగడాన్నిబట్టి ఉద్రేకా లెంత తీవ్రస్థాయికి చేరినవో ఊహించుకోవచ్చు. మొత్తం 190 గృహదహనాలు, 90 షాపుల లూటీ జరిగినవట ఆరుగు వ్యక్తులు మరణించడం, యాభై మంది గాయపడడం జరిగింది.

ఎన్నికలు జరిగినప్పుడు ఎవరో ఒకరు మాత్రమే విజయం పొందడం, మిగిలినవారు ఓడిపోవడం జరగక తప్పదు. విజయం పొందిన వ్యక్తి తన గెలుపును ఎంత వినయంతో, ఉదాత్తంగా స్వీకరించాలో, అపజయం పొందిన వారు అంత నిబ్బరంగా, నిగ్రహంతో, హుందాగా శిరసావహించాలి విజేత తన ప్రత్యర్థులపట్ల అగౌరవకరంగా, అవమానకరంగా ప్రవర్తించడం ఎంత జుగుప్సాకరమో, విజితులైనవారు విజేతపట్ల అసూయతో, ఆగ్రహంతో ప్రవర్తించడం అంతే అనుచితం.

మొన్నటి జనరల్ ఎన్నికలలో మహామహులు, దిగ్గంతులైనవారే ఎందరో ఓడిపోయారు కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, బెంగాల్ కాంగ్రెసు నియంత శ్రీ అతుల్య ఘోష్, బొంబాయి నగర కాంగ్రెసు 'నాయకుడు శ్రీ పాటిల్ మొదలైనవా రెందరో పరాజితులయ్యారు ఇక రెండవ, మూడవ, నాల్గవ శ్రేణుల నాయకులు. అభ్యర్థుల సంగతి చెప్పేదేమి వుంది? విజయం పొందడంలోకంటె ఓటమిని స్వీకరించడంలోనే మానవుని ధీరోదాత్తత హెచ్చుగా బయల్పడుతుంది.

ఈ ధీరోదాత్తత కొరవడడంచేతనే అక్కడక్కడ ఈ ఎన్నికల సందర్భంగా రాష్ట్ర ప్రజలకు మనస్తాపం కలిగించే సంఘర్షణలు కొన్ని జరిగాయి. మన రాష్ట్రంలోనే కాక, మొత్తం దేశంలోనే జనరల్ ఎన్నికలు ఆశించినదానికంటె ఎంతో ప్రశాంతంగా, ప్రజాస్వామ్య ధర్మహితంగా జరిగిపోగా, ముఖ్యంగా మన రాష్ట్రానికి కళంకం ఆపాదించే విధంగా ఇట్టి సంఘటనలు జరగడం ఎంతైనా విచారించవలసిన విషయం. ఇట్టివి ఇకపై జరగకుండా చూచుకోవలసిన బాధ్యత ఆంధ్ర మహాజనులపై వున్నది.

అమెరికా గూఢచారి శాఖ

అమెరికన్ గూఢచారిశాఖ "సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజన్సీ" మరొకసారి ప్రముఖంగా వార్తల కెక్కింది కొంతకాలం క్రిందట ఈ శాఖ పనిచేసే తీరు తెన్నులు, అది ఏ విధంగా కొన్ని కొన్ని దేశాలలో ప్రభుత్వ విధానాలను, ప్రభుత్వాలను కూడా అమెరికాకు అనుకూలంగా మార్చివేయడానికి వ్యూహాలు పన్నుతూ వుంటుందో అమెరికన్ పత్రికలు వెల్లడించాయి

ఇప్పుడు మరొకసారి ఈ సంస్థ కార్యకలాపాలను అమెరికన్ పత్రికలు బయటపెట్టాయి. అవి వెల్లడించిన విశేషాలు చాలా ఆశ్చర్యకరంగానే వున్నాయి.

ఉదాహరణకు, అమెరికా విదేశాంగ శాఖ ఒక విధంగా, ఒక ఆశయంతో పనిచేస్తుంటే, దాని గూఢచారి విభాగం మరొక విధంగా, భిన్నమైన ఆశయాలతో పనిచేస్తున్నదట, అమెరికా ప్రభుత్వం ఒక వంక పోర్చుగల్‌కు సహాయం చేస్తుండగా, దాని గూఢచారి శాఖ పోర్చుగల్‌తో పోరాడుతున్న అంగోలా, మొజాంబిక్ విమోచనోద్యమాలకు సహాయం చేస్తున్నది. అదేవిధంగా దక్షిణ ఆఫ్రికా, నైజీరియా ఆఫ్రికా, రొడీషియాలల్లో అభ్యుదయ వర్గాలకు సహాయం చేస్తున్నది, అంటే అదికారికంగా ఇప్పటి ప్రభుత్వాలకు, అవి పడిపోయి స్వతంత్ర ప్రభుత్వాలేర్పడితే వాటితో అమెరికన్ స్నేహ సంబంధాలకు మార్గం సుగమం చేయడానికి గాను అజ్ఞాతంగా వాటి నాయకులకు కూడా అమెరికా ఆర్థిక సహాయం చేస్తున్నదన్నమాట ఇది పెద్ద విడ్డూరమే.

అయితే అమెరికన్ గూఢచారిశాఖ సి.ఐ.ఎ నుంచి సహాయం పొందుతున్నవారందరికి తాము అట్టి సహాయం పొందుతున్న విషయం తెలియదు. దానధర్మాలకు పేరుపొందిన విభిన్న సంస్థలద్వారా సి. ఐ. ఎ. తాను చేయదలచిన ధన సహాయం చేస్తున్నదట. అట్టి సహాయం పొందుతున్న సంస్థలు తమకు తెలియకుండానే అమెరికన్ గూఢచారి చర్యలకు తోడ్పడుతున్నాయన్నమాట. ఈ విధంగా సహాయం పొందుతున్న సంస్థలలో విద్యార్థులకు, ఉపాధ్యాయులకు, కార్మికులకు, పత్రికలకు సంబంధించిన వెన్నో వున్నాయి. ఇండియాలో సయితం మూడు సంస్థలు సి. ఐ. ఎ. విభాగాలను తమకు తెలియకుండానే స్వీకరించి పనిచేస్తున్నట్టు అమెరికన్ పత్రికలు వెల్లడించాయి.

సి. ఐ ఎ. ప్రధానాశయం అమెరికాను, ప్రపంచాన్ని కమ్యూనిజం, సోషలిజం వంటి అతివాద ప్రభావాలనుంచి రక్షించడం. అయితే, అది సహాయం చేస్తున్నవారిలో అతివాదులెందరో వున్నారు ఉదాహరణకు అమెరికాలోనే సోషలిస్టు వృద్ధ నాయకుడు నార్మన్ థామస్ నిర్వహిస్తున్న ఒక సంస్థకు పదిలక్షల డాలర్ల సహాయం ముట్టినదట ఈ విషయం వెల్లడి కాగానే నార్మన్ థామస్ ఆశ్చర్యచకితుడు కావడం సి ఐ ఎ. ఎంత విచిత్రంగా, రహస్యంగా పనిచేస్తుందో విదితం చేస్తున్నది.

అమెరికన్ పత్రికలు సి ఐ ఎ విధానాలను, ముఖ్యంగా అది విద్యార్థి, కార్మిక వర్గాలను కలుషితం చేయడానికి అనుసరిస్తున్న పద్ధతులను తీవ్రంగా విమర్శించాయి గూఢచారి చర్యలను కొనసాగించే హక్కు ప్రతి దేశానికి కలదనేది నిజమే. ఇతరుల గూఢచారి చర్యలను విమర్శిస్తూనే ప్రతిదేశం తాను అవే చర్యలను కొనసాగిస్తున్న దనడం కూడా నిజమే అంత మాత్రాన మన జాగ్రత్తలో మనం వుండవలసిన అవశ్యకత తీరిపోదు అమెరికన్ గూఢచారి సంస్థ కార్యకలాపాలను వేయికళ్ళతో కనిపెడుతూ మన దేశ ప్రయోజనాలను సంరక్షించుకొనడం మన ప్రభుత్వ విధి

నిజాం నవాబు

హైదరాబాద్ సంస్థానం మాజీ పరిపాలకుడు నిజాం మీర్ ఉస్మాన్ అలీఖాన్ మృతితో ఒక శకం అంతరిస్తున్నది అది ఫ్యూడలిస్టు శకం; నవాబులకు, జాగీర్దారులకు చెందిన శకం; వ్యక్తి ఘనుడైనా, కాకపోయినా, అతని వంశాన్నిబట్టి, వంశాధికారాన్నిబట్టి, అతని ధనాన్నిబట్టి గౌరవభాజనుడుగా, పరిపాలనార్హుడుగా పరిగణించబడిన శకం ఒకవంక అపార ధనరాసులకు, మరొకవంక అంతులేని దారిద్ర్యానికి, ఒకప్రక్క విలాస వినోదాలకు, మరొకప్రక్కదుర్భర హైన్యానికిపేరొందిన శకం. పాశ్చాత్య దేశాలలో మూడు, నాలుగు శతాబ్దాలనాడే అంతరించిన, ఇండియాలో నిన్న మొన్నటి వరకు ప్రాబల్యం వహించిన శకం

ఆ శకానికి చెందిన అంతిమ వ్యక్తి నిజాం నవాబు. 1712లో హైదరాబాదు గద్దె నెక్కిన ఆసఫ్‌జా వంశంలో ఆయన ఏడవవాడు ఆయనతో ఆ వంశాధికారం అంతరిస్తుందని ఒక జోస్యం కలదన్న మాట నిజమో కాదో గాని, జరిగింది మాత్రం అదే ఆయన పాలన 1911 నుంచి 1948 వరకు కొనసాగింది. ఇండియాలో కెల్లా సువిశాలమైన స్వదేశ సంస్థానం అధిపతిగా ఆయన బ్రిటిష్ ప్రభుత్వానికి సన్నిహిత మిత్రుడుగా వ్యవహరించాడు దేశ స్వాతంత్ర్య సిద్ధి సమయంలో ఆయన మిగతా సంస్థానాధిపతులవలె కాలానుగుణమైన మార్పులకు అంగీకరించకపోవడంతో ఆయన సంస్థానాన్ని బలాత్కారంగా ఇండియాలో కలిపివేసుకోవడం తప్పలేదు. అయినా, అదంతా గత చరిత్ర.

వ్యక్తిగా, ప్రపంచంలోని ధనవంతులలో ఒకడుగా పేరొందిన నిజాం నవాబు అతి నిరాడంబర జీవనుడు కావడం ఒక విచిత్రం. ఇంగ్లీషు, ఉర్దూ, పర్షియన్ భాషలలో ఆయన కవి, పండితుడు కావడం పూర్వపు మన రాజకవులను జ్ఞప్తికి తెచ్చే మరొక విశేషం.

ఎన్నికల ఫలితాల సరళి

రెండు రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పరచే అవకాశం కాంగ్రెసు పూర్తిగా కోల్పోయింది. అవి కేరళ, మద్రాసు, ఏడు రాష్ట్రాలలో కాంగ్రెసు ప్రభుత్వాలు రానున్నాయి. అవి ఆంధ్రప్రదేశ్, అస్సాం, గుజరాత్, హర్యానా, మధ్యప్రదేశ్, మహారాష్ట్ర, మైసూరులు. మూడు రాష్ట్రాలలో పంజాబు, రాజస్థాన్, బెంగాల్‌లలో కాంగ్రెసుకుగాని, మరేపార్టీకిగాని మెజారిటీ రాలేదు, ఇంకా పూర్తి ఫలితాలు రావలసిన రాష్ట్రాలు యు. పి., ఒరిస్సా, బీహారులు.

గురువారం అర్ధరాత్రివరకు అందిన సమాచారాన్నిబట్టి కేంద్రంలోను, రాష్ట్రాలలోను మొత్తం 60 మంది మంత్రులు ఓడిపోయినట్టు తెలుస్తున్నది.

కేంద్రం క్యాబినెట్ మంత్రులలో ఓడిపోయినవారు శ్రీయుతులు ఎస్. కె. పాటిల్, సుబ్రహ్మణ్యం, శచీన్‌చౌధురి, మహాథాట్ షా, సంజీవయ్య. ఓడిపోయిన ఇతర మంత్రులలో ఎ. ఎం. థామస్, ఇన్నా, కాంనాథ్, రాజ్‌బహదూర్, షా నవాజ్‌ఖాన్ వున్నారు.

ముఖ్యమంత్రులు నలుగురు ఓడిపోయారు. వీరు మద్రాసులో శ్రీ భక్తవత్సలం, బెంగాల్‌లో శ్రీ పి. సి. సేన్, బీహారులో శ్రీ కె. బి. సహాయ్, పంజాబులో శ్రీ గురుముఖ్‌సింగ్ ముసాఫిర్.

ఓడిపోయిన విపక్ష రాజకీయ పక్షాల ప్రముఖులలో కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్, ప్రధాన కార్యదర్శి శ్రీ మనిమెన్, కోశాధికారి శ్రీ అతుల్యఘోష్, పి. ఎస్. పి. నాయకుడు హెచ్. పి. కామత్ ఆచార్య జె. బి. కృపలాని, తమిళనాడ్ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ కృష్ణస్వామినాయుడు, ఒరిస్సా పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ విశ్వనాథుహార్‌పాణి, ఆంధ్ర విశాలాంధ్ర కమ్యూనిస్టు పార్టీ నాయకుడు నీలం రాజశేఖరరెడ్డి, కేరళ పి. సి. సి. అధ్యక్షుడు శ్రీ అబ్రహాం, యు. పి. కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కమలాపతి త్రిపాఠి, మాజీ కేంద్రమంత్రి శ్రీ మహావీర్ త్యాగి స్వతంత్ర పార్టీ అధ్యక్షుడు ఆచార్య రంగా.

ఆంధ్రప్రదేశ్‌లో మంత్రులు శ్రీ బలరామరెడ్డి, శ్రీ మీర్ అహ్మద్ అలీఖాన్, శ్రీమతి టి. ఎస్. సదాలక్ష్మి ఓడిపోయారు.

మావో సేటుంగ్‌కు ఎదురుతిరిగిన చైనా విమోచన సైనిక దళాలు

హెంగ్‌చౌలో వేలాది మావో వర్గీయుల అరెస్టు, ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్, టిబెట్‌లలో చుక్కెదురు

టోక్యో, ఫిబ్రవరి 24—

మధ్య చైనాలోని హోనాన్ రాష్ట్రంలో మావో సే టుంగ్‌కు ఇంతకాలంగా బాసటై నిలుస్తూవచ్చిన విమోచన సైన్యం ఆయనకు ఎదురుతిరిగిందని తెలుస్తున్నది.

ఇన్నర్ మంగోలియా, సింకియాంగ్, టిబెట్‌లలో కూడా విమోచన సైన్యంలో ఇట్టి చీలికలు తిరుబాటు ఛాయలే కన్పిస్తున్నాయి.

చైనా విమోచన సైన్యం బలం 25 లక్షలు. ఇది మావోకు అతివిశ్వాసపాత్రమైనదిగా ఇంతకాలం నుంచి తలబడుతున్నది. ప్రస్తుతం ఈ సైన్యంలో కూడా తనకు వ్యతిరేకత పెరుగుతుండడంవల్ల మావోసేటుంగ్ చైనా ప్రభుత్వ అధినేత లీయుషావోచీ అతివర్గం, ప్రధాన కార్యదర్శి టెంగ్ సియావ్ సింగ్‌ను కక్షించే ఉద్దేశాన్ని మానివాడు తమ తప్పిదాలు ఒప్పుకొని ఆత్మవిమర్శ చేసుకుంటే చాలని, వారిని పదవులలో యథాప్రకారం ఉంచుతానని వాగ్దానం చేస్తున్నట్టు తెలుస్తున్నది.

హోనాన్ రాష్ట్రంలో సైన్యం మావోకు ఎదురు తిరగడమేకాక కైఫెంగ్‌లో ఒకర్ని కాల్చి చంపారని మరొకరిని వచ్చేలా కొట్టారని హేంగ్‌చౌలో వేలాది మావో మద్దతుదార్లను అరెస్టు చేశారని తెలుస్తున్నది.

జపాన్‌తో జరిపిన యుద్ధంలో అసువులు బాసిన సోవియెట్ చైనా సైనికుల సమష్టి సమాధుల వద్ద శ్రద్ధాంజలి సమర్పించదలచిన పీకింగ్‌లోని సోవియెట్ దౌత్య సిబ్బందిని చైనా అధికారులు ఈ మధ్య అటకాయించారు.

సోవియెట్ రాయబార కార్యాలయం ముందు పూర్వంవలె ఇప్పుడు ప్రదర్శనలు జరుగకున్నా సోవియెట్ వ్యతిరేక ఉద్యమం తీవ్రత మాత్రం హెచ్చుగానే వున్నది,

తైవాన్ వార్తాసంస్థ కథనం

తైపే ఫిబ్రవరి 24— తైవాన్ అధికార వార్తాసంస్థ కథనం ప్రకారం హోనాన్ రాష్ట్రంలో సైన్యంలో బయలు దేరిన చీలికల పర్యవసానంగా బయలుదేరిన ఘర్షణలలో 500 మంది చనిపోయారు 907 మంది తీవ్ర గాయాలతో ఆసుపత్రులలో చేర్చబడినారు.

చైనా సైన్యంలో తిరుగుబాటుతత్వం పెరుగుతున్నదట.

సోవియెట్ యూదుకు శిక్ష

మాస్కో, ఫిబ్రవరి 24— ఇజ్రాయెల్ గూఢచారిగా పనిచేస్తున్న సోవియెట్ యూదును మాస్కోలో విచారించినట్టు ఇజ్వెస్తియా వార్తాపత్రిక ఒక వార్తను ప్రచురించింది.

ఈ యూదు పేరు సాలమన్ డాల్నిక్ రిటైర్ సివిల్ ఇంజనీర్, ఇజ్రాయెల్ దౌత్య ప్రతినిధి ఇంటికి కొన్ని పత్రాలను రహస్యంగా చేరవేస్తుండగా పట్టుకొనడం జరిగింది. ఈ సంఘటనపై ఇజ్రాయెల్ రాయబార కార్యాలయం ఎలాంటి వ్యాఖ్యను చేయలేదు.

చైనా—రష్యాల మధ్య యుద్ధం

సోఫియా, ఫిబ్రవరి 24 — చైనా రష్యాల మధ్య యుద్ధం ఏర్పడే అవకాశం లేకపోలేదని ఇక్కడ ఈ మధ్య చైనా విదేశాంగ మంత్రి మార్షల్ చెన్‌యీ ప్రకటించాడట.

సోవియెట్ యూనియన్ సృష్టిస్తున్న సమస్య వల్ల ఆ దేశంలో కల సంబంధాలు తెగత్రెంపులు కాస్తున్నని మార్షల్ చెన్‌యీ అన్నాడట. బల్గేరియా వార్తాసంస్థ "బిటా" చైనా నాయకుని ఈ ప్రకటనను విడుదల చేసినా మార్షల్ చెన్‌యీ ఎప్పుడు ఏ సందర్భంలో ఈ అభిప్రాయాన్ని వెల్లడించింది తెలుపలేదు.

హోనాన్ రాష్ట్రం

టోకియో, ఫిబ్రవరి 24— మావోకు వ్యతిరేకంగా మారిన హోనాన్ రాష్ట్రం చైనాలో గోధుమను ఉత్పత్తిచేసే రాష్ట్రాలలో పెద్దది. ఈ రాష్ట్రం 90 శాతం జనభాగ్రామాలలో ఉంటుంది, సైన్యం మావోకు వ్యతిరేకంగామారినందున అవకాశం కొరకు ఎదురు చూస్తున్న ఈ రాష్ట్రం రైతులుకూడా అయనకు ఎదురు తిరగవచ్చు.

టిబెట్‌లో చైనా సైనిక కమాండర్ టిబెట్ ప్రధాన రాజకీయ కార్యదర్శి జనరల్ టాంగ్‌కువోఉవాలాసాలో 14 మంది మావో యిస్టుల హత్యచేయించాడని పౌర సైన్యం నుంచి మావో వ్యతిరేకులు ఆయుధాలను లాగుకుంటున్నారని తెలుస్తున్నది.

ఘనీభవించిన అమూర్ నదీప్రాంతం

మాస్కో, ఫిబ్రవరి 24— సోవియెట్ చైనా దళబాలకులు కలసి విహరించిన ఘనీభవించిన అమూర్‌నదీ ప్రాంతంలో తుపాకి కాల్పులు వినిపిస్తున్నాయని సోవియెట్ వార్తాపత్రిక ప్రావ్దా ప్రకటించింది.

అమూర్‌నదికి అవల చైనా పట్టణం హీవోకు ఎదురుగాగల ఒక సోవియెట్ సరిహద్దు పట్టణంనుంచి ప్రావ్దా సేకరించిన ఈవార్త చెదిపోతున్న ఉభయదేశాల సంబంధాలను సూచిస్తున్నది. ఈ రెండు పట్టణాల మధ్య దూరం ఒక కిలోమీటర్ కన్నా తక్కువే.

ఇక్కడి ప్రజలుచైనాకొరకు జపాన్‌తో పోరాడారు. 194 లో ఈప్రాంతపు చైనీయులకు కట్టుకొనడానికి వస్త్రాలు కూడా లేవని రష్యన్‌లు వారికి వస్త్రాలు ఇచ్చారని సంవత్సరాల తరబడి సోవియెట్ వైద్యులు చైనా రోగులకు చికిత్స చేశారని వరదలలో చిక్కుకున్న చైనీయుల యొందర్నో సోవియెట్ సైనికులు రక్షించారని చైనా సోవియెట్ బలురు. నోట్ఉపనదులను ఈనదీమధ్యంలో గడిపి వేడుకలు చేసుకున్నారని ఈ పత్రిక వ్రాసింది.

చైఎన్‌లై హెచ్చరిక

టోకియో ఫిబ్రవరి 24—

మావో విప్లవవాదులు అర్థిక, ప్రజా భద్రత, విదేశ వ్యవహారాల కార్యాలయాల జోలికిపోరాదని ప్రధాని చౌ ఎన్ లైన్ నెట హెచ్చరిక చేశాడు, అర్థికశాఖ డిప్యూటీ డైరెక్టర్ టనియాంగ్‌కాంగ్ ఆ శాఖ అధికారాన్ని స్వాధీనం చేసుకొనప్రయత్నించగా ఆయన్ను అరెస్టు చేయడానికి చౌ ఎన్ లై ఉత్తర్వు చేశారని తెలుస్తున్నది.

మద్రాసు ముఖ్యమంత్రి పదవి

తాను చేపట్టనున్నట్టు శ్రీ అన్నాదురై వెల్లడి

మద్రాసు, ఫిబ్రవరి 24— మద్రాసు ముఖ్యమంత్రి పదవిని తాను చేపట్టాలనని డి. ఎం. కె. నాయకుడు శ్రీ అన్నాదురై నేడు ప్రకటించారు.

తాను రాష్ట్ర శాసనసభకుగాని, శాసన మండలికిగాని పోటీచేయనున్నట్టు ఆయన సూచించారు.

ఇప్పటి ఎన్నికలో ఆయన దక్షిణ మద్రాసు నుంచి లోకసభకు పోటీచేశారు.

డి. ఎం. కె. శాసన సభ్యులు తమ నాయకుని ఎన్నుకొనే నిమిత్తం ఈ నెల 26 వ తేదీన మద్రాసులో సమావేశం కాగలరని అన్నాదురై నేడు పత్రికాగోష్ఠిలో తెలిపారు.

మద్రాసులో ప్రస్తుతంవున్న కాంగ్రెసు మంత్రివర్గంకంటె తాను ఏర్పాటుచేయబోయే మంత్రివర్గం కొంచెం పెద్దదిగా వుంటుందని అన్నాదురై అన్నారు.

తమ పార్టీకి అధికారంలోకి రావడం కొత్త కనక మంత్రులకు హెచ్చు బోర్డు పోలియోలు అప్పగించి వారిపై ఎక్కువ భారం వేయబోనన్నారు.

ఉపమంత్రులను నియమించే అవకాశం లేదని ఆయన అన్నారు. అయితే ముఖ్యమంత్రిగా తానొక పార్లమెంటరీ సెక్రటరీని నియమించుకొనగల నన్నారు.

మంత్రివర్గ నిర్మాణానికి కనీసం తనకు రెండువారాలు వ్యవధి కావాలని తాను అనుకుంటున్నానని, మంత్రివర్గ నిర్మాణంలో వివిధప్రాంతాలవారి అభిమతాలను పాటించగలమని, మహిళలకు కూడా ప్రాతినిధ్యం పుండగలదని అన్నారు.

తన మంత్రివర్గంలో ప్రంటులోని ఇతర పార్టీలవారిని చేర్చుటనే అవకాశంలేదని కూడా అన్నాదురై అన్నారు.

ఎన్నికలలో తమకు లోప్రదిన రాజాజీ వంటి పెద్దల సలహాలను తాను గైకొనగల నన్నారు.

నిన్న రాత్రి అన్నాదురై, ఆయన ముఖ్య సహచరులు రాజాజీ గృహానికి వెళ్ళి ఆయనతో అరగంటసేపు చర్చలు జరిపారు.

రాజాజీ తమను ఆశీర్వదించారని, కొన్ని సలహాలు ఇచ్చారని అన్నాదురై అన్నారు.

ఇంగ్లీషు కొనసాగింపు కృషి

దేశంలోని మొత్తం 14 ప్రాంతీయ భాషలను అధికార భాషలుగా గుర్తించే వరకు ఇంగ్లీషు కొనసాగేటట్టు చూడడానికి తమపార్టీ యత్నించగలదని అన్నాదురై అన్నారు.

కామరాజ్ ఓటమి: మురార్జీ దేశాయి వ్యాఖ్య

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ ఓటమిపై శ్రీ మురార్జీదేశాయి వ్యాఖ్యానిస్తూ ఈ వార్త వినడానికి నేను ఎంతో విచారిస్తున్నాను, ఈ పరిణామం అర్థం కావడంలేదు" అని అన్నారు.

శ్రీ కామరాజ్ అక్కడకు 26 వ తేదీన వస్తారని తెలుస్తున్నది.

రాజస్థాన్‌లో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి అవకాశాలపరిశీలన

నాయకుని ఎన్నికకై నేడే ప్రతిపక్ష సభ్యుల సమావేశం

రాష్ట్ర జనసంఘ అధ్యక్షులు శ్రీ సతీశ్‌చంద్ర అగర్వాల్ ప్రకటన

జైపూర్, ఫిబ్రవరి 24 —

రాజస్థాన్‌లో ప్రతిపక్షాలు మిశ్రమ ప్రభుత్వాన్ని ఏర్పరచే స్థితిలో ఉన్నాయని రాజస్థాని జనసంఘ అధ్యక్షులు శ్రీ సతీశ్‌చంద్ర అగర్వాల్ ప్రకటించారు.

జనసంఘం స్వతంత్రపార్టీ, జనతాపార్టీ, ఎస్. ఎస్. పి. మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి సమష్టి కార్యక్రమాన్ని రూపొందించుకున్నాయని శ్రీ సతీశ్‌చంద్ర అగర్వాల్ గత రాత్రి వెల్లడిచేశారు.

కొత్తగా ఎన్నికయిన ప్రతిపక్షాల ఎం. ఎల్. ఎ. ల సమావేశాన్ని రేపు ఏర్పాటు చేస్తున్నామని ఆ సమావేశంలో నాయకుడు ఎన్నుకొనబడతారని ఆయన మంత్రివర్గ నిర్మాణ సందర్భంగా రాష్ట్ర గవర్నర్‌కు కలుస్తారని శ్రీ అగర్వాల్ తెలిపారు.

ఇండిపెండెంట్ ఎం. ఎల్. ఎ. లలో కూడా ఒకరు మినహా అంతా ప్రతిపక్షాల వైపు ఉన్నారని శ్రీ అగర్వాల్ సూచించారు.

శ్రీ చౌలిహా ఇంటి కాపలాదార్లపై కాల్పులు

షిల్లాంగ్, ఫిబ్రవరి 24— అస్సాం ముఖ్యమంత్రి నివాస గృహం కాపలాదారులపై కొందరు అజ్ఞాత వ్యక్తులు నేటి రాత్రి అతివేగంగా పోతున్న టాక్సీలో కూర్చుని కాల్పులు జరిపారు.

పోలీసులు తెలియజేసిన సమాచారం ప్రకారం ఆ అజ్ఞాత వ్యక్తులు అయిదు రౌండ్లను కాల్చినట్టు తెలుస్తున్నది.

ఈ టాక్సీకారుకోసం పోలీసులుదర్యాప్తు సాగిస్తున్నారు.

ఈ సంఘటనలో ఎవరికి ఎట్టి గాయాలు తగలలేదు.

ముఖ్యమంత్రి నివాసానికి సమీపంలో అనుమాన పరిస్థితులలో తిరుగుతున్న ఈ టాక్సీ కారును మొదట పోలీసు గస్తీదళం కనుగొన్నది. టాక్సీ కారు నెంబరును పోలీసులు నోట్ చేసుకున్నారు. అయితే ఇంతవరకు ఆ కారు అచూకీని కనుగొనడంలో పోలీసులు విఫలమయ్యారు.

ఉగాండా ప్రభుత్వ పతనానికి కుట్ర

ప్రెసిడెంట్ ఒబోటేచే పరిస్థితుల వివరణ

కంపాలా, ఫిబ్రవరి 24—తన ప్రభుత్వాన్ని కూల్చదోయడానికి కీన్యాలో వున్న దక్షిణాఫ్రికా, రొడీషియా పెద్దమనుషులు కొంతమంది కుట్ర పన్నారని ఉగాండా అధ్యక్షుడు ఒబోటే నిన్న పత్రికా విలేకరుల సమావేశంలో వెల్లడించాడు.

ఈ ఎన్నికల కొట్లాటలో రాజీలతో కొట్టడం, రాళ్ళు రువ్వడం జరిగాయని, తర్వాత 30 పూరిళ్ళు దుండగులచే దగ్ధం చేయబడినవని పోలీసులు చెప్పారు.

ఈ సందర్భంలో రోష్యాంబుగుపని అరెస్టు చేశారు.

పోలింగ్ జరిగిన 21 వ తేదీన ఇక్కడ ఒక ఎన్నికల కొట్లాట జరిగింది, ఆప్పటి నుంచి ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొని వుంది.

అయిదుగురుకంటె ఎక్కువ గుమిగూడడాన్ని పోలీసులు నిషేధించారు. ఈ ప్రాంతంలో ఈ నిషేధాజ్ఞ ఇంకా అమలులోవుంది.

మద్రాసు మంత్రివర్గం రాజీనామా

గవర్నర్‌కు సమర్పణ

మద్రాసు, ఫిబ్రవరి 24— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం నేడు తన మంత్రివర్గం రాజీనామాను గవర్నర్ శ్రీ ఉజ్జల్‌సింగ్‌కు అందజేశారు.

మూర్తి బకటవ తేదీలో ఇప్పటి శాసన సభ రద్దు కాగలదని అంతవరకు పదవి బాధ్యతలు కొనసాగించవలసిందని ఆ తర్వాత మెజారిటీ లభించిన పార్టీ నాయకుని తాను ఆహ్వానిస్తానని గవర్నర్ సూచించగా ముఖ్యమంత్రి, ఆయన మంత్రివర్గ సహచరులు అంగీకరించారు.

కామరాజ్‌తో మద్రాసు మంత్రుల చర్చలు

మద్రాసు, ఫిబ్రవరి 24— మద్రాసు ముఖ్యమంత్రి శ్రీ భక్తవత్సలం, ఆయన సహచరులు నిన్న కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్‌ను ఆయన గదిలో కలుసుకుని సుదీర్ఘ చర్చలు జరిపారు.

ఎన్నికలలో కాంగ్రెసు ఓటమి దుష్ప్రాయత్నమైన పరిస్థితిని గురించి వారు సంప్రదింపులు జరిపినట్టు తెలుస్తున్నది.

మద్రాసులో పార్టీ బలాబలాలు

మద్రాసు, ఫిబ్రవరి 24— మద్రాసు రాష్ట్రంలో వివిధ పార్టీల బలాబలాలు.

డి. ఎం. కె.: 131. కాంగ్రెసు: 47, స్వతంత్ర: 18, అతివాద కమ్యూనిస్టులు: 11, మితవాద కమ్యూనిస్టులు: 2. పి.ఎస్.పి. 4, ఎస్.ఎస్.పి. 2, ముస్లింలీగ్: 9, ఇండిపెండెంట్లు: 4

శ్రీ సుబ్రహ్మణ్యం రాజీనామా

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 24 — కేంద్రఆహార మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యాల ఎన్నికలలో ఓడిపోయిన కారణంగా మంత్రి పదవికి తన రాజీనామాను పంపినట్టు అధికారికంగా ప్రకటన జరిగింది.

బొంబాయి నివారు బస్తీ భాండుప్‌లో ఎన్నికల కొట్లాట

12 మందికి గాయాలు: తొమ్మిదిమంది అరెస్టు

బొంబాయి, ఫిబ్రవరి 24— బొంబాయి నివాసులోని భాండుప్‌లో జరిగిన ఎన్నికల కొట్లాటలో 12 మంది గాయపడ్డారు.

గాయపడినవారిలో ముగ్గురు పోలీసు కానిస్టేబుల్స్ కూడా వున్నారు. వీరిలో ఒకరిని చికిత్సనిమిత్తం లజపత్రలో చేర్చారు.

ఈ ఎన్నికల కొట్లాటలో రాళ్ళతో కొట్టడం, రాళ్ళు రువ్వడం జరిగాయని, తర్వాత 30 పూరిళ్ళు దుండగులచే దగ్ధం చేయబడినవని పోలీసులు చెప్పారు.

ఈ సందర్భంలో రోష్యాంబుగుపని అరెస్టు చేశారు.

పోలింగ్ జరిగిన 21 వ తేదీన ఇక్కడ ఒక ఎన్నికల కొట్లాట జరిగింది, ఆప్పటి నుంచి ఈ ప్రాంతంలో ఉద్రిక్త పరిస్థితి నెలకొని వుంది.

అయిదుగురుకంటె ఎక్కువ గుమిగూడడాన్ని పోలీసులు నిషేధించారు. ఈ ప్రాంతంలో ఈ నిషేధాజ్ఞ ఇంకా అమలులోవుంది.

శ్రీ సంజీవయ్య రాజీనామా

హైదరాబాద్, ఫిబ్రవరి 24 —కర్నూలు నియోజక వర్గం నుంచి ఎన్నికలలో ఓడిపోయిన కేంద్ర పరిశ్రమల మంత్రి శ్రీ డి. సంజీవయ్య, తన పదవికి రాజీనామా సమర్పించారు.

రాజ్యసభ సభ్యునిగా తన సభ్యత్వకాలం కొనసాగినప్పటికి మంత్రిపదవికి రాజీనామా చేయడం భావ్యమని తాను భావించినట్టు శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

విద్యుచ్ఛక్తి కార్మికుల సమ్మె

ఒంగోలులో ఆరుగురి అరెస్టు

ఒంగోలు, ఫిబ్రవరి 24— నిన్న ఇక్కడ సమ్మె చేస్తున్న ఆరుగురు విద్యుచ్ఛక్తి పనివారిని నిరసకీణ చట్టం క్రింద అరెస్టుచేసినట్టు తెలుస్తున్నది

ఆంధ్రప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికల పోటీలో పాల్గొని, విజయాన్ని సాధించిన మరి కొందరు అభ్యర్థులు


శ్రీ వై. శివరామ ప్రసాద్


శ్రీ ఎ. సి సుబ్బారెడ్డి

శ్రీ వేముల కూర్మయ్య

శ్రీ బి. వి. గురుమూర్తి

శ్రీ చేబ్రోలు హనుమయ్య

శ్రీ అనగాని భగవంతరావు

శ్రీ బి. వి. సుబ్బారెడ్డి

శ్రీమతి ముసునూరి కస్తూరీదేవి

ఆంధ్రప్రదేశ్‌లో కాంగ్రెసుకు పూర్తి మెజారిటీ

మొత్తం 287 స్థానాలకు 163 కైవసం

రాష్ట్రమంత్రులు శ్రీ వై. శివరామ ప్రసాద్, శ్రీ ఎం.ఆర్. అప్పారావు, శ్రీ పి. వి. నరసింహారావుగార్ల విజయం

లచ్చన్న, వావిలాల ఎన్నిక: ఆనం సంజీవరెడ్డి, భాట్టంగార్ల ఓటమి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) విజయవాడ, ఫిబ్రవరి 24 — ఆంధ్రదేశ్ అసెంబ్లీలోని మొత్తం 287 స్థానాలలో శుక్రవారం మధ్యాహ్నం వరకు 277 సీట్ల ఫలితాలు వెల్లడైనవి. వీటిలో కాంగ్రెసు 163 స్థానాలనుగెలుచుకున్నది.

రాష్ట్రమంత్రులు శ్రీ ఎం ఆర్ అప్పారావు, శ్రీ పి వి నరసింహారావు, చల్లపల్లి జా శ్రీ వై శివరామప్రసాదులు ఎన్నికైనారు.

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ గొలు లచ్చన్న కూడా గెలిచారు.

ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వావిలాల సత్తెనపల్లి నుంచి తిరిగి ఎన్నికకాగా కాంగ్రెసు సభ్యులు శ్రీ భాట్టం రామమూర్తి పి యనగరంలోను, శ్రీ ఆనం సంజీవరెడ్డి లక్కిరెడ్డిపల్లెలోను ఓడిపోయారు.

చింతలపూడి

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గడ్డి కృష్ణమూర్తి చింతలపూడి నియోజకవర్గం నుంచి ఎన్నికయ్యారు.

మొత్తం 67 445 ఓట్లలో 52,409 ఓట్లు పోలయినవి. 2 541 ఓట్లు చెల్లలేదు.

గడ్డి కృష్ణమూర్తి (కాంగ్రెసు) 21,884. గాదిరాజు వెంకటరాజు (అతివాద కమ్యూనిస్టు) 98.01 ఇనుగంటి పాపారావు (ఇం) 11,059. గడ్డి అబ్బాయిలు (మితవాదకమ్యూనిస్టు) 5,422 గరికి కృపులాలి [ఇండిపెండెంటు] 1 123 నిడుదవోలు వెంకటరావు [ఇండిపెండెంటు] 9 4. మామిడిపల్లి సత్యనారాయణమూర్తి [ఇండిపెండెంటు] 159.

విశాఖపట్నం

అతివాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ పోతన వన్నారావు విశాఖపట్నం-2 నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనట్టు ప్రకటించారు.

మొత్తం 70 087 ఓట్లలో 40739 ఓట్లు పోలయ్యాయి. 3234 ఓట్లు చెల్లలేదు.

పోతన వన్నారావు [అతివాద కమ్యూనిస్టు] 12805. పి ఎం. నాయుడు [కాంగ్రెసు] 11249. వి. శ్రీరామూర్తిశర్మ [మితవాద కమ్యూనిస్టు] 5245 [illegible] రామ్ మోహనరావు [ఇండిపెండెంటు] 4761. [illegible] [ఇండిపెండెంటు) 2961. కనకదుర్గి వెంకటేశ్వరరావు (ఇండిపెండెంటు) 547, ఎం. ఆర్. దరువల (ఇండిపెండెంటు) 37.

పెదమానాపురం

ప్రస్తుత శాసనసభ్యుడు శ్రీ వానిరెడ్డి కృష్ణమూర్తి నాయుడు (కాం) ను ఓడించి పెదమానాపురం నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వి. ఎస్. అప్పలనాయుడు అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

మొత్తం 79,080 ఓట్లలో 67,924 ఓట్లు పోలయ్యాయి 3528 ఓట్లు చెల్లలేదు.

వి. నారాయణ అప్పలనాయుడు [ఇం] 27,725 కృష్ణమూర్తినాయుడు[కాం]26,668

సర్వేపల్లి

ప్రస్తుత మితవాద కమ్యూనిస్టు శాసన సభ్యుడు శ్రీ స్వర్ణ నేమయ్య సర్వేపల్లినియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

మొత్తం 81.407 ఓట్లలో 53,523 ఓట్లు పోలయ్యాయి. 2 253 ఓట్లు చెల్లలేదు

పర్లపేమయ్య (మితవాద కమ్యూనిస్టు) 24 069. తోగిరి శంకరరావు (ఇండిపెండెంటు) 23.808. మంగళగిరి నానాదాస్ (కాంగ్రెసు) 3,318.

నరసరావుపేట

నరసరావుపేట నియోజకవర్గంనుంచి శ్రీ సాగి సూర్యనారాయణరాజు [కాంగ్రెస్] ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు 75521, పోలయిన ఓట్లు 62487. చెల్లనివి 2931.


శ్రీ ఎమ్ వి ఎస్ సుబ్బరాజు

సాగి సూర్యనారాయణరాజు [కాంగ్రెసు] 36038. లన్నాపాత్రుడు [స్వతంత్ర]21190. ఆవంట లక్ష్మణరావు [ఇండి] 22.0.

వినుకొండ

వినుకొండ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి ప్రతిభవనం జయప్రద ఎన్నికైనారు. ఆమె ప్రస్తుత శాసన సభ్యుడు శ్రీ కె. వి. శివయ్యను ఓడించారు.

మొత్తం ఓట్లు 85391. పోలయినఓట్లు 58104. చెల్లనివి 2415. భవనం జయప్రద [కాం) 27975. ఎ. వెంకటేశ్వర్లు (సం-తం) 17748. పుచ్చపుల వెంకటశివయ్య కమ్యూనిస్టు) 9966

పత్తికొండ

పత్తికొండ నియోజకవర్గం నుంచి శ్రీ కె. ఈశ్వరరెడ్డి ఎన్నికైనారు. మొత్తం ఓట్లు 73.208, పోలయినవి 51,254, చెల్లనివి 2,580. కె. ఈశ్వరరెడ్డి (మార్క్సిస్టు) 25,100. శ్రీ కె. వి. నరసప్ప కాంగ్రెసు 23.574.

పుంగనూరు

పుంగనూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీవారిణిసి రామస్వామి రెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు 73857. పోలయినవి 55,694. చెల్లనివి 2,216.

వారిణిసి రామస్వామిరెడ్డి (కాంగ్రెసు) 29.452.జలి బి. మునిరెడ్డి (స్వతంత్ర) 20.937 కె. దేవిడ్ ఇండి) 2,467 గండికోట గోపిందస్వామి (కమ్యూనిస్టు) 626

మిర్యాలగూడెం

మిర్యాలగూడెం నియోజకవర్గం నుంచి శ్రీ టి. కృష్ణారెడ్డి (కాం) ఎన్నికయినారు.

మొత్తం ఓట్లు: 72 782. పోలయినవి 53,463 చెల్లనివి 2,391 టి. కృష్ణారెడ్డి (కాం) 21 090. [illegible] సీతారామారెడ్డి (మార్క్సిస్టు) 20,850 సి. వెంకటరెడ్డి (కమ్యూనిస్టు) 1,732. యడవెల్లి కొండలరెడ్డి (జనసంఘం) 2,605.

నంద్యాల

మొత్తం ఓట్లు 79.271. పోలయినవి 60.786. చెల్లనివి 2 097. ఎస్. బి. నాదిసాహెబ్ (కాం) 29 309 చిట్టబొట్లపల్లి ఈశ్వరయ్య (ఇం) 17.746 ఎ. సి. వెంకటరెడ్డి. (మార్క్సిస్టు) 8998. యేసుదాస్ (ఇం) 1287. [illegible] రెడ్డి (స్వతంత్ర) 737. పెదపాల ఓబులరెడి (ఇం) 582

పి సి సి కార్యదర్శి శ్రీ లక్ష్మణదాస్ ఓటమి

[illegible] పొదూరు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ చౌదరి సత్యనారాయణ గెలిచారు. పి. సి సి కార్యదర్శి శ్రీ ఎల్. లక్ష్మణదాస్ ను ఆయన ఓడించారు.

మొత్తం ఓట్లు 70716. పోలయినవి 43 324 చెల్లనివి 2892 చౌదరి సత్యనారాయణ (స్వతంత్ర) 2,07.73 లుకలాపు లక్ష్మణదాసు (కాం) 17.708. ఎస్. పి.ఎస్. విప్పలాచార్యులు (ఇం) 2,260. మాదన అరిన్న [జనసంఘం) 1741

తాడిపత్రి

తాడిపత్రినుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పల్లా సుబ్బరాయుడు ఎన్నికైనారు.

వివరాలు: మొత్తం ఓట్లు 74 761. పోలయినవి: 57.314 చెలనివి: 1,773

శ్రీ పల్లా సుబ్బరాయుడు (కాంగ్రెసు) 29,707. శ్రీ వి. కె. ఓబిరెడ్డి (ఇం) 2[illegible],984

కమలాపురం

కమలాపురంనుంచి ఇండిపెండెంటు శ్రీ ఎస్. పుల్లారెడ్డి గెలుపొందారు.

వివరాలు: మొత్తం ఓట్లు 79 361. పోలయినవి: 56 542. చెల్లనివి 2,030.

శ్రీ ఎస్. పుల్లారెడ్డి (ఇండిపెండెంట్) 27.249. శ్రీ వడ్డమాని వెంకటరెడ్డి (కాం) 27.219.

బద్వేల్

బద్వేల్ నుంచి శ్రీ టి. వీరారెడ్డి (కాంగ్రెసు) విజయాన్ని పొందారు.

వివరాలు: మొత్తం ఓట్లు: 81.116.


శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ

పోలైనవి: 60.409. చెల్లనివి: 1.672.

శ్రీ టి. వీరారెడ్డి (కాంగ్రెసు): 24 404. శ్రీ పాకాలపాటి బాలిరెడ్డి (ఇండిపెండెంట్) 24,333.

దేవరకొండ

దేవరకొండ నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ జి నారాయణరెడ్డి. ఎన్నికయ్యారు.

భద్రాచలం

భద్రాచలం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కారం కన్నయ్యదొర ఎన్నికయ్యారు.

వివరాలు: మొత్తం ఓట్లు: 66649. పోలయినవి 38647, చెల్లనివి 3652.

శ్రీ గొలు లచ్చన్న

శ్రీ కారం కన్నయ్యదొర (కాం) 16855. శ్రీ ఎస్. సీతారామయ్య. (అతివాద కమ్యూనిస్టు) 9919. శ్రీ ఎస్ రామయ్య (మితవాద కమ్యూనిస్టు) 4,967. శ్రీ పి. ముత్తయ్య (ఇండిపెండెంట్) 3 259.

సాలూరు

సాలూరు నియోజకవర్గంనుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ టి. రాజయ్య ఎన్నికైనారు. ఆయనపై పోటీ చేసిన కాంగ్రెసు సభ్యుడు దిప్పల సూరిదొర ఓడిపోయారు.

మొత్తం 76.916 ఓట్లలో 44.188 ఓట్లు పోలయ్యాయి. 3.176 ఓట్లు చెల్లలేదు.

పోలైన రాజయ [ఇండిపెండెంటు] 17,671. జన్ని మిత్రాయుడు [స్వతంత్ర] 10,323. దిప్పల సూరిదొర [కాంగ్రెసు] 7,692 వెంకటస్వామి పాండి (మితవాద కమ్యూనిస్టు] 5318.

యెచ్చెర్ల

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. అప్పల నరసంహానాయుడు యెచ్చెర్ల నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

మొత్తం 70.368 ఓట్లలో 48.878 పోలయ్యాయి. 3337 చెల్లలేదు.

నడిమింటి అప్పల నర్సునాయుడు (కాంగ్రెసు) 20.802. బల్లాది హరియప్పరెడ్డి. [ఇండిపెండెంటు] 17,904 గంప నర్సింగలింగం [జనసంఘం] 3.458 దాట్ల సూర్య అప్పల పరిహారిరాజు [ఇండిపెండెంటు)3,377.

ఆదిలాబాద్

ఆదిలాబాద్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. రామకిష్టు ఎన్నికయ్యారు.

మొత్తం 6.47.53 ఓట్లలో 44.297 పోలయ్యాయి. 2.999 ఓట్లు చెల్లలేదు

కె. రామకిష్టు (మితవాది కమ్యూనిస్టు) 17,881. ఏనుగు వెంకటరమణ(కాంగ్రెసు) 16,726. వాగి డాక్టర్ (జె.ఎస్) 3.594. ఎస్. కానురెడ్డి (రిపబ్లికన్ పార్టీ) 3.096

పర్గి

పర్గి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ రామరెడ్డి ఎన్నికయ్యారు

మొత్తం 75.810 ఓట్లలో 43.661 పోలయ్యాయి. 2,337 ఓట్లు చెల్లలేదు.

రామరెడ్డి ఇండిపెండెంటు 21,087. అహ్మద్ షరీఫ్ కాంగ్రెసు 20,237.

శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఘన విజయం

రాపూరు నియోజకవర్గం నుంచి వ్యవసాయ మంత్రి శ్రీ ఏ. సి. సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. తన ప్రత్యర్థి అగు ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ బి. రామిరెడ్డిపై ఆయన 11 వేల ఓట్ల మెజారిటీలో గెలుపొందారు.

ఏ. సి. సుబ్బారెడ్డి కాంగ్రెసు 36071; బి. రామిరెడ్డి ఇండిపెండెంటు 24802.

గోపాలపురం నుంచి మంత్రి రాఘవులు గెలుపు

పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ టి. వి. రాఘవులు గోపాలపురం నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనట్టుప్రకటించారు.

మొత్తం 66,708 ఓట్లలో 49,751 ఓట్లు పోల్ అయ్యాయి. 2355 ఓట్లు చెల్లలేదు.

తాళేటి వీరరాఘవులు [కాంగ్రెసు] 28.693. చింతగుంట పుయ్యూరరావు అతివాద కమ్యూనిస్టు 9,861 ఇర్ల పాటి సుందరరావు మితవాద కమ్యూనిస్టు 4 461 బి. మోతీదాసు ఇం. 2,301 గారపాటి ధర్మరాజు స్వతంత్రపార్టీ 1,780.

భాట్టం శ్రీరామమూర్తి పరాజయం

విజయనగరం నుంచి అసెంబ్లీకి పోటీ చేసిన కాంగ్రెసు అభ్యర్థి శ్రీ భాట్టం శ్రీరామమూర్తి జనసంఘం అభ్యర్థి శ్రీ వి. రామారావు చేతిలో ఓడిపోయారు.

దీనితో రాష్ట్రంలో జనసంఘానికి మూడు స్థానాలు లభించాయి.

మొత్తం 70 423 ఓట్లలో 50 247 ఓట్లు పోలయ్యాయి. 2,870 ఓట్లు చెల్లలేదు.

వి. రామారావు జనసంఘం 31,283. భాట్టం శ్రీరామమూర్తి కాంగ్రెసు 12.924. ఆర్. వెంకట్రామారావు ఇండిపెండెంటు 2,471, ఎమ్. వెంకటశేషాచారి ఇండిపెండెంటు 499.

బూర్గంపాడు

బూర్గంపాడు నుంచి అసెంబ్లీకి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కె. రామయ్య గెలుపొందారు.

మొత్తం 76,856 ఓట్లలో 56.713

శ్రీ పోతుల గున్నయ్య

ఓట్లు పోలయ్యాయి 3.571 ఓట్లు చెల్లలేదు.

కొమరం రామయ్య కాంగ్రెసు 27.631. చీమల పండయ్య (ఇండిపెండెంట్) 13607. కె. బుచ్చయ్య (అతివాద కమ్యూనిస్టు] 11904.

మొత్తం 80 382 ఓట్లలో 62.993 ఓట్లు పోలయ్యాయి. 2020 ఓట్లు చెల్లలేదు.

గుత్తి

గుత్తి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ అల్. రాఘవేంద్ర గౌడ్ ఎన్నికయ్యారు.

ప్రస్తుత శాసన సభ్యుడు (మితవాద కమ్యూనిస్టు) శ్రీ వి. కె. ఆదినారాయణ రెడ్డిని ఆయ ఓడించారు.

మొత్తం 79.268 ఓట్లలో 54,359ఓట్లు పోలయ్యాయి. 3014 ఓట్లు చెల్లలేదు.

అల్. రాఘవేంద్ర గౌడ్ (ఇండిపెండెంటు) 22.729. టి. పాపా సాహెబ్ (కాంగ్రెసు) 18.380. ఆదినారాయణరెడ్డి (మితవాద కమ్యూనిస్టు) 7.692. ఎమ్. గోవిందులు (ఇండిపెండెంటు) 2.544.

అనకాపల్లి

మితవాద కమ్యూనిస్టు అభ్యర్థి శ్రీ కె. గోవిందరావు అనకాపల్లి నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

మొత్తం 74842 ఓట్లలో 54,926 పోలయ్యాయి. 3045 ఓట్లు చెలలేదు.

కోడగంటి గోవిందరావు (మితవాద కమ్యూనిస్టు) 20.539. బి. వి. నాయుడు స్వతంత్ర పార్టీ, 12249. మండపాటి రామచంద్రరాజు (ఇం)7456. దీసెట్టి అప్పారావు కాంగ్రెసు 5541. పి. వెంకటబలపతిరావు జనసంఘం 3666 కంచేడగుల రామారావు అతివాద కమ్యూనిస్టు 2 430.

గొంప

గొంప నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ టి. వి. రాఘవులు

అభ్యర్థి శ్రీ జి. కృష్ణం నాయుడు అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

మొత్తం 75 607 ఓట్లలో 56.231 ఓట్లు పోలయ్యాయి. 3 2 3 ఓట్లు చెల్లలేదు

గొర్లె కృష్ణం నాయుడు (కాం) 90 330. సుంకరఅప్పల యుడు(స్వతంత్ర)21658.

మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ అహ్మద్ ఇబ్రహీం అలీ గెలుపొందారు.

మొత్తం ఓటర్లు: 75027 పోలయిన ఓట్లు 36927. చెల్లని ఓట్లు: 7746.

మహమ్మద్ ఇబ్రహీం అలి (కాంగ్రెసు) 24346.

రాజేశ్వర్‌రెడ్డి (జనసంఘం) 7746. సద్దే బాలప్ప (కమ్యూనిస్టుపార్టీ మార్క్సిస్టు) 2082

మంత్రి ఎమ్. ఆర్. అప్పారావు ఘన విజయం

మద్యనిషేధశాఖ మంత్రి శ్రీ ఎం. ఆర్. అప్పారావు సూర్యపేట నియోజకవర్గం నుంచి గెలిచారు.

మొత్తం ఓటర్లు: 76 479. పోలయిన ఓట్లు: 66,044. చెల్లని ఓట్లు 1.282 మేకా రంగయ్య అప్పారావు [కాం] 36,468. తిరుపూరు మధుసూదనరావు [ఇండి] 27,2194.

సత్తెనపల్లినుంచి శ్రీ వావిలాల ఎన్నిక

సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య ఎన్నికై అసెంబ్లీకి ఎన్నికైనట్టు ప్రకటించారు.

మొత్తం 85,741 ఓట్లలో 62 596 పోలయ్యాయి. 2.081 ఓట్లు చెల్లలేదు.

వావిలాల గోపాలకృష్ణయ్య (ఇం) 39.639. మానుకొండ నరసింహారావు (కాంగ్రెసు) 27,996 ఎస్. శ్రీహరిరావు (జనసంఘం) 2,082.

అల్లవరం

అల్లవరం నియోజకవర్గం నుంచి రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి శ్రీ టి.పెంచిరమణయ్య అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

మొత్తం 72,276 ఓట్లలో 36.543 ఓట్లు పోలయ్యాయి. 2,386 ఓట్లు చెల్లలేదు.

టి. వి. రమణయ్య (రిపబ్లికన్) 12,543 చిలికి గంగిశెట్టి (కాంగ్రెసు) 8,625. నరెళ్ళ రామారావు (అతివాద కమ్యూనిస్టు) 8,396. దొడ్డా అప్పలస్వామి [ఇండిపెండెంటు] 3,684 పాముల నాతాయణస్వామి [ఇండిపెండెంటు] 914.

కోవూరు

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ పి. వెంకురెడ్డి కోవూరు నియోజకవర్గంనుంచి అసెంబ్లీకి ఎన్నికయ్యారు.

మొత్తం 82972 ఓట్లలో 61630 పోలయ్యాయి. 6130 ఓట్లు చెల్లలేదు.

వేమారెడ్డి వెంకురెడ్డి (కాంగ్రెసు)31994 జొన్న కొటయ్య (అతివాద కమ్యూనిస్టు) 23674. ఇరుపూరు శ్రీ నిరాసులు రెడ్డి (ఇండిపెండెంటు) 2814.

ప్రత్తిపాడు

స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ ఎం. చిన నాగిరెడ్డి గుంటూరు జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం నుంచి అసెంబ్లీకి ఎన్నికైనారు.

మొత్తం 85,653 ఓట్లలో 63,715 ఓట్లు పోలయ్యాయి. 4.341 ఓట్లు చెల్లలేదు.

మన్నే చిన నాగిరెడ్డి (స్వతంత్ర పార్టీ) 26,361. ఎం.డి.డి చినరామిరెడ్డి (ఇండిపెండెంటు) 23.723. చాపలమడుగు రామయ్య బాదలి (కాంగ్రెసు) 7,713. రాపుకుంట ఎ. రేవిపా [కాంగ్రెసు] 16299. డి. అగాకోటేశ్వర్ రావు ([illegible]) 4.666. రాపు [అతివాద కమ్యూనిస్టు] 10676. చింతల నాగయ్య (ఇండిపెండెంట్) 605. మొహిద్దిన్ మొహమ్మద్ (ఇండిపెండెంటు) 476.

నందికొట్కూరు

నందికొట్కూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ సి. రాంభూపాలరెడ్డి అసెంబ్లీకి ఎన్నికయారు.

మొత్తం 84337 ఓటులో 67104 ఓట్లు పోలయ్యాయి. 2256 ఓటు చెల్లలేదు.

చల్లా రామభూపాల్‌రెడ్డి (కాం) 32591. అల్మకూరు వెంగళరెడ్డి (ఇండి) 30,015. జి. [illegible] రెడ్డి (ఇండిపెండెంటు) 1416. పందూరి శేషయ్యరెడ్డి (ఇండిపెండెంటు) 460.

ఆళ్లూరు

ఆలూరు స్థానం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి శ్రీ బి పాపిరెడ్డి ఎన్నికైనారు. శ్రీ బిజవాడ వావిరెడ్డి [ఇం] 32.822.

వల్లేటి పసులదేవి [కాం] 13.389. బస్వారెడ్డి శంకరయ్య [కమ్యూనిస్టు] 11,349.

ఎస్ ఎస్.పి.కి తొలివిజయం

మహారాజ్‌గంజ్ స్థానంనుంచి సంయుక్త సోషలిస్టుపార్టి అభ్యర్థి శ్రీ బద్రివిశాల్ పిట్టి

శ్రీ టి నాగిరెడ్డి

ఎన్నికవ్వడంతో రాష్ట్రంలో ఎస్.ఎస్ పి.కి తొలివిజయం చేకూరింది.

కాంగ్రెసు అభ్యర్థి శ్రీ కొత్తూరి శేతయ్య గుప్త ఈ స్థానం కోల్పోవడం గమనార్హం.

మొత్తం ఓటర్లు: 71871 పోల్ అయిన ఓట్లు: 41.164 చెల్లని ఓట్లు 1,218. ఇద్రి విశాల్ పిట్టి (సంయుక్త సోషలిస్టు పార్టీ) 19070 శ్రీ కె. శేయ్య గుప్త [కాంగ్రెసు] 13021.

శ్రీ మెయ్య హనుంతరావు [జనసంఘం] 6.077. ఉదాన్ ఓడసలే[ఇండిపెండెంట్] 1.341 గోపిందారి [ఇండిపెండెంటు] 1,026. జహాంగీర్ అలీ అన్సారి [ఇండిపెండెంటు] 392. అమీనూర్ అన్సారి గాంధి [ఇండిపెండెంటు] 330.

ఇచ్ఛాపురం

ఇచ్ఛాపురం స్థానంలో స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ లండా కరయ్యరెడ్డి, కాంగ్రెసు అభ్యర్థిని ఓడించి దాదాపు అరవైఓట్ల మెజారిటీతో ఎన్నికయ్యారు.

పోలయిన ఓట్లు : 51469 చెలని ఓట్లు : 2058.

లండా కరయ్యరెడ్డి [స్వతంత్ర పార్టీ] 29,571. కిత్తి బలప్రదేవ్ [కాం] 20137. అసి కామరాజ్‌రెడ్డి [ఇం] 3201

భువనగిరి

భువనగిరి స్థానంలో మితవాద కమ్యూనిస్టు శ్రీ అయిత్ల రామచంద్రారెడ్డిని ఓడించి శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ గెలుపొందారు

కొండా లక్ష్మణ్ బాపూజీ [కాంగ్రెసు] 28,009. శ్రీ అయిత్ల రామచంద్రారెడ్డి [మితవాద కమ్యూనిస్టు] 19.862. కందిలరంగారెడ్డి [కమ్యూనిస్టు మార్క్సిస్టు] 4,142. పుష్పనూతిల మల్లేశం [ఇండిపెండెంట్] 1 357. రావి లక్ష్మీకాంతరెడ్డి [ఇండిపెండెంట్] 1,109. దొంకెన పాపయ్య (స్వతంత్రపార్టీ 798. గొదల్ల ఆదినారాయణ [జనసంఘం] 597.

బూత్

ఆదిలాబాద్ జిల్లా బూత్ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎస్. ఎ దేవ్‌సా ఎన్నికయినారు.

మొత్తం ఓటర్లు: 62321. పోల్ అయిన ఓట్లు : 33777. చెల్లనిఓట్లు: 2547. ఎస్.


కృష్ణంరాజబహదూర్

పోల్ల వివరాలు : మొత్తంఓట్లు: 77,437 పోయినవి: 39234. చెల్లనివి: 2,598.

గొడ్డేటి భూపతి [ఇండి] 12243. జె.ఎం రాజామోహన్ రావు [ఇండి] 10.400. కె. సత్యయ్య [మితవాదకమ్యూనిస్టు] 10,293. బండారి బాసిరాం [కాంగ్రెసు] 3,060. పి. లింగయ్య [ఇండి] 650.

పెద్దపల్లి

పెద్దపల్లి నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెసు సభ్యుడు బి. రాములు ఓడిపోగా ఇండిపెండెంట్ జన్నా మల్లారెడ్డి గెలుపొందారు. శ్రీ మల్లారెడ్డి కూడా ప్రస్తుత సభ్యుడే. టిక్కెట్టు ఇవ్వని కారణంగా ఇండిపెండెంట్‌గా పోటీ చేశారు.

ఓట్ల వివరాలు : మొత్తం ఓట్లు :73213. పోలయినవి: 50 047. చెల్లనివి: 2657.

జన్నా మల్లారెడ్డి (ఇం 30,325.బండారి రాములు (కాం) 11,105. రాజా ప్రభాకర్

(మిగత 4 వ పేజలో)

ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెసు జైత్రయాత్ర

(3 వ పేజీ తరువాయి)

రెడ్డి ఇం 3,238. ఎస్. మురళీధరరావు (ఇం) 2,672

కొవ్వూరు

పశ్చిమ గోదావరి జిల్లా. కాంగ్రెసు ప్రముఖ నాయకుడు అల్లూరి బాపిరాజు ఇండిపెండెంట్ కె. బుచ్చిరాయుడు చేతిలో కొవ్వూరు నియోజకవర్గం నుంచి ఓడిపోయారు.

ఓట్ల వివరాలు: మొత్తం ఓట్లు: 81,341 పోలయినవి: 67,318, చెల్లనివి: 1,745. కె. బుచ్చిరాయుడు (ఇండి) 34,556. అల్లూరి బాపిరాజు (కాంగ్రెసు) 30,168, అహ్మదుల్లా ఖాన్ (ఇండి) 472. పిన్నమనేని శ్రీ రామతండ్రిరావు (ఇండి) 372.

హరిశ్చంద్రపురం

శ్రీకాకుళంజిల్లా హరిశ్చంద్రపురం నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థి శ్రీ కె. కృష్ణమూర్తి ఎన్నికయ్యారు.

మొత్తం ఓట్లు: 64,288. పోలయినవి: 41,828, చెల్లనివి: 2,317.

కె. కృష్ణమూర్తి [స్వతంత్ర] 16 060. (కాంగ్రెసు) 10 388. లోణంకి సత్యనారాయణ (ఇండి) 7414. వల్లా సూర్యనారాయణ (ఇండి) 4464.

తంబళ్ళపల్లి

కాంగ్రెసు అభ్యర్థిని టి. ఎస్. అనసూయమ్మ చిత్తూరు జిల్లా తంబళ్ళపల్లి నుంచి ఎన్నికయ్యారు.

ఓట్ల వివరాలు: మొత్తం ఓట్లు 72230. పోలయినవి: 51033. చెల్లనివి: 2651 టి. ఎస్. అనసూయమ్మ (కాంగ్రెసు) 27432 సుబ్బిరెడ్డి గారి జయరామిరెడ్డి (స్వతంత్ర, 13240. రాయి వెంకట్రాదినాయుడు (ఇం) 3432. రాజగోపాల్ (ఇం) 2216. పిల్లిగ్ల సుబ్బరాజు (ఇం) 753.

కైకలూరు

కృష్ణాజిల్లా కైకలూరు నియోజకవర్గం నుంచి ప్రస్తుత కాంగ్రెసు ఎం. ఎల్. ఎ.

శ్రీ బి. జి. సుబ్బరామరెడ్డి

కమిలి అప్పారావు ఇండిపెండెంటు చెన్నమనేటి పాండురంగరావు చేతులలో ఓటమి చెందారు

కైకలూరు నియోజకవర్గం ఓట్లు 75,777 పోలయినవి 53,905 చెల్లనివి 1 57

శ్రీ మన్నెపల్లి పాండురంగరావు [ఇ] 28,343 కమిలి అప్పారావు[కాం] 26,651 అండుగుల వరదయ్య[ఇం] 2 156

జమ్మలమడుగు

కడప జిల్లా జమ్మలమడుగు నుంచి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ మండా రామయ్య ఎన్నికయ్యారు.

వివరాలు: మొత్తం ఓట్లు: 61 249. పోలయినవి: 54 427 చెల్లనివి: 1,727

శ్రీ మండా రామయ్య(ఇండిపెండెంటు) 23,648, శ్రీ తాతిరెడ్డి నరసింహారెడ్డి (కాంగ్రెసు) 23,544. శ్రీ శివరామిరెడ్డి (ఇండిపెండెంటు) 503

బన్వాడా

బన్వాడ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ ఎం. శ్రీనివాసరావు ఎన్నికైనారు.

మొత్తం 71,330 పోలయినవి 45,856. చెల్లనివి 2,890. శ్రీ ఎం. శ్రీనివాసరావు [కాంగ్రెసు] 21 198. కరోల లక్ష్మీ నరసయ్యగౌడ్ (ఇం) 15,208. కొండలి బసవయ్య (ఇ) 3,560.

గుడివాడ

గుడివాడ నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీమతి ముసునూరి కస్తూరిదేవి ఎన్నికైనారు

మొత్తం ఓట్లు 80115 పోలయినవి 57 377. చెల్లనివి 2727.

ముసునూరి కస్తూరిదేవి (కాం) 24554. పట్టాభిరెడ్డి వెంకటసుబ్బారావు (మార్క్సిస్టు) 15551. అట్లూరి పిచ్చాలయ్య (కమ్యూ) 5 291. వీరి వెంకటరావు (ఇండిపెండెంటు) 3.173. పెద్దిశెట్టి వెంకటరావు(జనసంఘం) 1541.

నగరం

నగరం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ గద్దె మహాలక్ష్మి ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు 74761 పోలయినవి: 51. 154 చెల్లనివి 3.184 గద్దె మహాలక్ష్మి (కాం) 23 202. గణపతిరావు (కమ్యూ) 11 526 గంజి నాగేశ్వరరావు (మార్క్సిస్టు) 3782. పి. ప్రకాశరావు (రిపబ్లికన్) 4.455

నాగర్‌కర్నూలు

నాగర్‌కర్నూలు నియోజకవర్గంనుంచి ఇండిపెండెంటు అభ్యర్థి శ్రీ వి. ఎస్. గౌడ్ ఎన్నికైనారు.

మొత్తం 4.77. పోలయినవి 32046. చెల్లనివి 1711.



శ్రీ బత్తిన సుబ్బారావు

వి.ఎస్. గౌడ్ [ఇండి]29072. కె. జనార్దనరెడ్డి [కాంగ్రెసు] 17708. సాంబయ్య [ఇండి] 1290. మేడుల జల్లారెడ్డి (ఇండి) 1.014. రాములు (ఇండి) 681 ఎం. లింగారెడ్డి (కమ్యూనిస్టు) 789.

గుంటూరు

గుంటూరు-2 అసెంబ్లీ నియోజకవర్గం నుంచి కాంగ్రెసు అభ్యర్థి శ్రీ చేబ్రోలు హనుమయ్య ఎన్నికైనారు

మొత్తం ఓట్లు 85932 పోలయినవి 63211.

చేబ్రోలు హనుమయ్య (కాం) 31336. కనపర్తి నాగయ్య (కమ్యూనిస్టు) 17877. ఉరాల కోటేశ్వరరావు (మార్క్సిస్టు) 6 321 పై. వెంకటేశ్వరరావు జనసంఘం 781. ఇ. మూర్తి సాంబశివరావు (ఇం) 704.

గోరంట్ల

గోరంట్ల నియోజకవర్గంనుంచి శ్రీమతి పద్మ భాస్కరరెడ్డి (కాం) ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు 74 957, పోలయినవి : 47 969. చెల్లనివి : 1800. శ్రీమతి పద్మ భాస్కరరెడ్డి (కాం) 31,971 టి. పుల్లిరెడ్డి [ఇం] 16,195.

నరసాపేట్

నరసాపేట నియోజకవర్గం నుంచి శ్రీ నర్సరావుపేట మల్లిరెడ్డి (మార్క్సిస్టు) ఎన్నికైనారు.

మొత్తం ఓట్లు 73 907. పోలయినవి 51,938. చెల్లనివి 2019.

శ్రీ నర్సరావుపేట మల్లిరెడ్డి [మార్క్సిస్టు] 24.741, మూసపేట కనుల (కాం) 17.788 డి. సత్యనారాయణరెడ్డి (కమ్యూ) 4,998, ఎ. పోలి మురహరి (స్వతంత్రపార్టీ) 2 392.

శ్రీ ఆనం సంజీవరెడ్డి ఓటమి

ఆత్మకూరు నియోజకవర్గం నుంచి స్వతంత్రపార్టీ అభ్యర్థి శ్రీ పి. రామచంద్రారెడ్డి ఎన్నికైనారు.

మొత్తం ఓటు: 80374. పోలయినవి 63394. చెల్లనివి 2430. పెళ్ళకూరు రామచంద్రారెడ్డి (స్వతంత్ర) 33394 సంజీవరెడ్డి (కాం) 28170.

విద్యామంత్రి శ్రీ బలరామిరెడ్డి పరాజయం

